ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం తగదు

కలెక్టర్ హనుమంతరావు

ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి కలెక్టరేట్, జూన్ : ప్రజావాణి దరఖాస్తులపై సత్వరమే చర్యలు చేపట్టాలని కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును పరిగణనలోకి తీసుకుని పరిష్కారం చూపాలన్నారు.
ప్రజావాణిలో జిల్లా స్థాయి శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో రావాలన్నారు. ఈ సందర్భంగా 99 అర్జీలను స్వీకరించామన్నారు. అందులో రెవెన్యూ శాఖ 54, వ్యవసాయ శాఖ 17, జిల్లా గ్రామీణ అభివృద్ధి 6, జిల్లా పంచాయతీరాజ్ శాఖ 5, సర్వే ల్యాండ్స్ 4, జిల్లా పరిషత్ 4, మున్సిపాలిటీ 2, జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు 2, ట్రాన్స్కో, జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా అటవీ శాఖ, ఆర్అండ్‌బీ, ఎంప్లాయిమెంట్‌శాఖల తరపున ఒక్కొక్క అర్జీలు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధులు, ఎరువులు, భూ భారతి, ఆయిల్ పామ్ సాగు తదితర కార్యక్రమాలపై సమగ్రంగా వ్యవహరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేసి, సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ముందస్తు ప్రణాళికలు తీసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎరువులను అందుబాటులో ఉంచాలని, ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించి, పంటలు వేసుకునేలా చూడాలన్నారు. భూభారతిలో వచ్చిన దరఖాస్తులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులంతా తమ శాఖలకు సంబంధించిన పనులపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వీరారెడ్డి, భాస్కరరావు, జెడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి ఎగ్గిడి కృష్ణ

మోటకొండూర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

మోటకొండూర్, జూన్ 23: ఇందిరమ్మ ఇండ్లను అర్హులందరికీ ఇవ్వాలని బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి ఎగ్గిడి కృష్ణ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జనాభా ప్రాతిపదికన ఇండ్లు కేటాయించడం లేదని మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఉన్న చిన్న గ్రామపంచాయతీలకు ఎక్కువ ఇండ్లు కేటాయించి, మండల కేంద్రానికి 23 ఇండ్లను మాత్రమే కేటాయించి మండల కేంద్రాన్ని చిన్న చూపు చూస్తున్నారని ఆరోపించారు. మండల కేంద్రంలో 200 ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యుడు బురాన్, మాజీ వైస్ ఎంపీపీ బాల్ద లింగం, బీఆర్ఎస్‌వై నియోజకవర్గ ప్రధానకార్యదర్శి జివిలికపల్లి వెంకటేశ్, నాయకులు భూమండ్ల యాదయ్య, బొలగాని లక్ష్మీనారాయణ, దడిగే మధు, పల్లపు మధు, బొట్ల ప్రశాంత్, నల్ల జహంగీర్, వంగపల్లి సురేశ్ తదితరులు ఉన్నారు.

ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

చౌటుప్పల్, జూన్ 23 ః చౌటుప్పల్‌లోని శ్రీ మరుద్వతి మద్దెలమ్మ అమ్మవారి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం జరిగింది. ఆలయ ధర్మకర్త బడుగు శ్రీరాములు, శాశ్వత వ్యవస్థాపక అధ్యక్షుడు గోశిక స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడిగా గుర్రం నర్సింహా, ఉపాధ్యక్షుడిగా వనం రాజు, చిక్క నరహరి, ప్రధాన కార్యదర్శిగా గోశిక అంజయ్య, సహాయ కార్యదర్శులుగా కందగట్ల ఆనంద్, సుంకి రవికుమార్, కోశాధికారిగా పిల్లలమర్రి యాదగిరి, కార్యవర్గ సభ్యులుగా గోశిక భాస్కర్, కర్నాటి శ్రీనివాసులు, కడవేరు శంకరయ్య, రుద్ర యాదగిరి, కోడి వనిత, వనం జయశ్రీ, బడుగు పావని, గడ్డం పద్మ, గౌరవసలహాదారులుగా గోశిక సత్యనారాయణ, బడుగు శ్రీరాములు, గోశిక అంజయ్య, గోశిక రవి, గోశిక కరుణాకర్ ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో గోశిక నర్సింహా, వనం ధనుంజయ, జెల్ల రమేశ్, గోశిక భిక్షపతి, రాజు, గోశిక పురుషోత్తం, వెంకటేశం, సింహాచలం పాల్గొన్నారు.

పేదలకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగయ్య

భూదాన్‌పోచంపల్లి, జూన్ 23 : ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న 150 మంది పేదలకు తక్షణమే పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భూదాన్‌పోచంపల్లి మండలం జలాల్‌పూర్ గ్రామంలో సర్వే నెంబరు 80లో గుడిసెలు వేసుకున్న పేదలకు ఆయన మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ, సీపీఎం డివిజన్ మాజీ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు గోరంటి ప్రదీప్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పాలకుర్ల ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం

చౌటుప్పల్, జూన్ 23 ః చౌటుప్పల్ లయన్స్ భవనంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ నూతన కమిటీ ప్రమాణస్వీకారం సోమవారం జరిగింది. ఈ ప్రమాణస్వీకారోత్సవానికి మాజీ మల్టిపుల్ చైర్ పర్సన్ తీగల మోహన్‌రావు, క్లబ్ జిల్లా ప్రతినిధులు కోడె సతీష్, కేవీ ప్రసాద్, చెరుపల్లి నరసింహ, సత్యనారాయణ, రవీందర్ రావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వారి ఆధ్వర్యంలో క్లబ్ నూతన అధ్యక్షుడిగా తీరందాసు జగన్నాథం, కార్యదర్శిగా పాషా, కోశాధికారిగా సిలివేరు మంగయ్య ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు దాచేపల్లి ప్రకాశ్‌గుప్తా, మొగుదాల రమేశ్ గౌడ్, గోశిక కరుణాకర్, నాంపల్లి రమేష్, పోలోజు శ్రీనివాసా చారి, ఉప్పు అంజనేయులు, కాసుల వెంకటేశంపాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు

భూదాన్ పోచంపల్లి జూన్ 23 ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం భూదాన్ పోచంపల్లి మండలం జలాల్ పూర్ గ్రామం పరిధిలోని 80 సర్వే నెంబర్లలో ని భూమిలో నిరుపేదలు గ్రామస్తులు గుడిసెలు వేశారు . ఈ విషయం తెలుసుకున్న ఆర్డిఓ సంఘటన ప్రదేశానికి చేరుకొని బాధితులతో మాట్లాడారు. ప్రభుత్వం సర్టిఫికెట్ ఇస్తే లీగల్ అవుతుందని , లేకుంటే భూమిని ఆక్రమిస్తే చట్టరీత్యా శిక్షార్హులవుతారని అన్నారు. గ్రామంలో అర్హులైన పేదలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు . ప్రభుత్వ అధికారులకు దరఖాస్తు చేసుకుంటే జిల్లా కలెక్టర్ కు పంపించి వారి ఆదేశాల మేరకు సర్వే చేసి అర్హులైన పేదలను గుర్తించి ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఏదైనా ప్రభుత్వ నిబంధన మేరకు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేయడం పొరపాటు అని, వెంటనే తొలగించాలని సూచించారు. తమ గ్రామానికి చెందిన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని , భూమిలేని పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చేంతవరకు గుడిసెలు తొలగించే ది లేదని బాధితులు డిమాండ్ చేశారు , మా గ్రామానికి చెందిన భూమిలో వేరే వ్యక్తులకు కేటాయిస్తున్నారని, అధికారులకు పలుసార్లు దరఖాస్తు చేసుకున్నామని నేటికీ ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని రెవెన్యూ అధికారులు చెప్పిన గుడిసెలు తీసేది లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 25న తాసిల్దార్ కార్యాలయం వద్దకు వచ్చి అర్హులైన పేదలందరు అధికారులకు దరఖాస్తులు సమర్పిస్తామని తెలిపారు. జలాల్ పూ ర్ చెరువు లో పడి యువకులు చనిపోయిన నేటికి రక్షణ చర్యలు చేపట్టలేదని, ప్రజా ప్రతినిధులు అధికారులు మాపై నిర్లక్ష్యం వహిస్తున్నారని, పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని బాధితులు కోరారు.

రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభించాలి

సమావేశంలో మాట్లాడుతున్న జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు దయ్యాల నరసింహ

భూదాన్‌పోచంపల్లి, జూన్ 23 : ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీని ప్రారంభించి నగదు బదిలీ ద్వారా ఖాతాల్లో డబ్బులు వేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దయ్యాల నరసింహ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ కేంద్రంలోని జీబీఆర్ గార్డెన్‌లో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మండల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. గొర్రెలు, మేకలకు ప్రభుత్వం తక్షణమే నట్టల నివారణ మందులు పంపిణీ చేయాలని అన్నారు. ప్రభుత్వ భూముల్లో గొర్రెలను మేకలను తోలుకోవడానికి ప్రభుత్వం దొడ్లు కేటాయించాలని, కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెలు, మేకల యజమానులకు నష్టపరి హారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి దోతిగూడెం, పోచంపల్లి, గొర్ల దొడ్ల సమస్యలను పరిష్కరించాలంటూ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకుడు గూడూరు అంజిరెడ్డి, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ బండారి నరసింహ జిల్లా ఉపాధ్యక్షుడు కొండే శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యులు దుర్గం ఐలయ్య, సీపీఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మండల నాయకులు ప్రసాదం విష్ణు, మంచాల మధు, నెలకంటి జంగయ్య, నారి మల్లేష్, బుగ్గ లక్ష్మయ్య, బండారి నరేష్, మహేష్, తంగెళ్ల బిక్షపతి, దోటీ రాములు, ముద్దం సత్తయ్య, దానయ్య, జమ్మి మల్లయ్య, రావుల బీరప్ప, జనిగెల శ్రీశైలం, దుర్గం నరసింహ, బాతుక నరేష్, అంజయ్య, నారి జంగయ్య, నరేష్, బీరప్ప, ఐలయ్యపర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

దాతల సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి


దాతల సహకారంతో సమకూర్చిన సామగ్రిని అందజేస్తున్న మండల విద్యాధికారి నాగవర్ధన్‌రెడ్డి

భువనగిరికలెక్టరేట్, జూన్ 23 : దాతల సహకారంతో అందించే సాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని మండల విద్యాధికారి నాగవర్ధన్‌రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని ఎర్రంబెల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, హైదరాబాద్ వైశ్య భవన్ సహకారంతో అందించిన నోట్ పుస్తకాలు, బ్యాగులను విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం హైదరాబాద్ వైశ్య భవన్ ట్రస్ట్ సభ్యులు ఎస్, రామేశ్వరం, బలరాం, కార్యదర్శి రవీంద్రనాథ్ గుప్తా, డిస్ట్రిక్ట్ అకాడమిక్ కో- ఆర్డినేటర్ శ్రీహరి అయ్యంగార్ విద్యార్థులకు నోట్ బుక్స్, టై, బెల్ట్, బ్యాగులను, ప్లేట్లు, గ్లాసులను అందజేశారు. వంటగది నిర్మాణం దాత రిటైర్డ్ ప్రొఫెసర్ సోలిపురం మధుసూదన్‌రెడ్డి, గొర్ల వైకుంఠంలు పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హేమలత, పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కలకొండ సరిత, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులుగౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు రాజు, వరలక్ష్మి, రజిత, అంగన్వాడీ టీచర్ శైలజ, ఆశావర్కర్ జ్యోతి, గ్రామ మాజీ సర్పంచ్ యశోద, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

ఆలేరురూరల్,జూన్23ః మండలంలోని కొలనుపాక వద్ద హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని రైతులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసినా ఇంతవరకు నిర్మాణ పనులు ప్రారంభించలేదన్నారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, రైతులు గంగుల శ్రీనివాస్, బెదరబొయిన శంకర్, బొమ్మెన ఉప్పలయ్య, తెరాల నర్సింహులు, చిరబొయిన రాజయ్య, మాధవరెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి అర్బన్, జూన్ 23. భువనగిరి పట్టణంలోని అన్ని వార్డుల్లోని ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి మున్సిపాలిటీకి హెచ్ఎండీఏ నుంచి మంజూరైన రూ.13.60 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సోమవారం గంజి ఏరియా ప్రాంతంలో శంకుస్థాపన చేశారు. అనంతరం గంజి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని అన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని అన్నారు. పట్టణ కేంద్రంలో, మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మంజూరైన హెచ్ఎండీఏ నిధులతో పలు పనులను వెంటనే వెంటనే చేపట్టాలన్నారు.
ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందన్నారు. భువనగిరి మున్సిపాలిటీతోపాటు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఫకీర్ కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

భువనగిరికలెక్టరేట్, జూన్ 23 : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చందుపట్ల వీరవెల్లి, చీమలకొండూరు, ముస్త్యాలపల్లి, కూనూరు తదితర గ్రామాల్లో హెచ్ఎండీఏ నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి

భూదాన్‌పోచంపల్లి, జూన్ 23 : మండలంలోని దంతూరు గ్రామంలో సర్వేనెంబర్ 210లోని 7. 15 గుంటల పోరంబోకు భూమిని పరిరక్షించాలని కోరుతూ ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ భూమిని శివారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కొంత మంది కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని వారు ఆరోపించారు. సర్వేలో 16 ఎకరాల 14 గుంటల భూమి ఉండగా ఇప్పటికే 8 ఎకరాలకు పైగా లావుణి పట్టా చేశారన్నారు. మిగిలిన 7.15 గుంటల భూమిని పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఆర్ జనార్దన్, ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ, నాయకులు నరసింహ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

జూ.కళాశాల స్థలం రెడ్‌క్రాస్‌కు ఇవ్వొద్దు

జూనియర్ కళాశాల స్థలం ఆవరణలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

భువనగిరి అర్బన్, జూన్ 23. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలాన్ని రెడ్ క్రాస్ సంస్థకు దారాదత్తం చేసే యోచనను ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలం కొంత మేరకు కబ్జాకు గురైందని ఇప్పుడు భువనగిరి రెడ్ క్రాస్ సంస్థ వారు కళాశాల స్థలం ఇవ్వాలని ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకున్నట్లుగా తెలిసిందని,ఈ స్థలాన్ని రెడ్ క్రాస్ సంస్థకు ఇవ్వవద్దని సీపీఎం డిమాండ్ చేస్తోందన్నారు. స్థల పరిశీలన అనంతరం ప్రిన్సిపల్ పాపి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, సీపీఐ భువనగిరి మండల, పట్టణ కార్యదర్శులు దాసరి లక్ష్మయ్య, పుట్ట రమేష్, పాల్గొన్నారు.

ఖాజీపేట గ్రామస్తులకు న్యాయం చేయాలి

కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేస్తున్న ఖాజీపేట గ్రామస్తులు

బొమ్మలరామారం,జూన్23ః మండలంలోని ఖాజీపేట గ్రామంలో నివాస గృహాలను అనుకొని ఉన్న గ్రామకంఠం భూమిని ఓ వ్యక్తి తనదిగా చెబుతూ, 2017 సంవత్సరంలో సేల్ డీడీగా మార్చుకొని ఎన్నో ఏళ్లుగా నివాస గృహాలు నిర్మించుకున్న వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆ వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని ఖాజీపేట గ్రామస్తులు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించిన కలెక్టర్ మంగళవారం రెవెన్యూ అధికారులు ఖాజీపేట గ్రామంలోని గ్రామకంఠం భూమిని సర్వేచేసి నివేదిక అందజేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామస్తులు ,కొడిమాల శ్యాంసుందర్ రెడ్డి రామిడి సంజీవరెడ్డి,బాసారం లక్ష్మయ్య,పల్లెపాటి నారాయణ,రాంపల్లి కిరణ్,రామిడి గణేశ్,కొడిమాల పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి

వలిగొండ, జూన్23: మోటార్ సైకిల్ అదుపుతప్పి ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని లోతుకుంట గ్రామ పరిధిలో చోటు చేసుకుంది. సోమవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్‌కు చెందిన బబ్లూ(28) అనే వ్యక్తి ఐస్‌క్రీమ్ జీవిస్తున్నాడు. బబ్లూ లోతుకుంట గ్రామం నుంచి వలిగొండకు వస్తుండగా పవిత్రాత్మ స్కూల్ సమీపంలో మోటార్ సైకిల్ అదుపుతప్పడంతో తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడిన ఆ వ్యక్తిని వెంటనే చికిత్స నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వం దవాఖానకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. బాధితుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యుగంధర్ తెలిపారు.

ఇండ్ల నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలి

భువనగిరికలెక్టరేట్, జూన్ 23 : నాణ్యతా ప్రమాణాలను పాటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాసరావు సూచించారు. సోమవారం మండలంలోని నమాత్‌పల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. నిబంధనల మేరకు ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టాలని సూచించారు. ఆయన వెంట ఎంపీఓ దినకర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి, లబ్ధిదారులు, గ్రామస్తులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కొండాపురంలో బీఆర్ఎస్ నాయకుడు స్వామి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

తుర్కపల్లి,జూన్23ః మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు శ్రీపతి కాళిదాస్ తండ్రి స్వామి (60) సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. స్వామి మృతదేహం వద్ద మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి నివాళులర్పించి, కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే బద్దుతండాకు చెందిన గుగూలోతు చాంప్లి (65) ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న సునీతా మహేందర్‌రెడ్డి ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కొండ్రా ముత్యాలు, మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, మాజీ సర్పంచ్‌లు సింగం వెంకటేశ్, సురేశ్, యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షుడు గొనె జహంగీర్, నాయకులు వెంకటాచారి, మహేశ్ తదితరులు ఉన్నారు.

పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడిగా దొంతిరి సోమిరెడ్డి

ఆలేరురూరల్,జూన్23ః బైరాంనగరం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా దొంతిరి సోమిరెడ్డి 13వ సారి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా డైరెక్టర్లుగా దొంతిరి శంకర్‌రెడ్డి, కోరిపల్లి మంజులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గొట్టం దయాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య, బాల నర్సయ్య, కళమ్మ, మహేందర్, వెంకటేశ్, కిరణ్, పాలసంఘం కార్యదర్శి సామల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇండ్లు మంజూరు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య

చౌటుప్పల్, జూన్ 23 ః ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య అన్నారు. ఆదివారం రాత్రి మున్సిపాలిటీపరిధిలోని తంగడపల్లిలో పార్టీ శాఖ మహాసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా పోరాటం చేస్తుందని, అంతేకాకుండా పార్టీని విస్తరించేందుకు ప్రజా సంఘాలను ఏర్పాటు చేసుకోని ముందుకు సాగాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, మున్సిపల్ శాఖ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, నాయకులు దాసరి అంజయ్య, నీల భిక్షపతి, దాసరి కృష్ణ, ఉబ్బు దర్శన్, నీల రాము, దాసరి యాదయ్య, మహోహర్, నీళ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు ఎస్‌హెచ్‌ఓగా వెంకటేశ్వర్లు

ఎస్‌హెచ్‌వో వెంకటేశ్వర్లును అభినందిస్తున్న డీసీపీ ఆక్షాంశ్ యాదవ్

మోత్కూరు, జూన్ 23: మోత్కూరు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా వెంకటేశ్వర్లు బాధ్యతలను స్వీకరించారు. మున్సిపాలిటీ, మండల ప్రజలకు సత్వరం పోలీస్ సేవలను అందించడం కోసం మోత్కూరు పీఎస్‌ను అప్‌గ్రేడ్ చేస్తూ రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. ఈ మేరకు కమిషనరేట్ ఎస్‌బీలో పని చేస్తున్న ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లును ఎస్‌హెచ్‌వోకు బదిలీ చేశారు. సోమవారం ఆయన పోలీస్ స్టేషన్‌లో డీసీపీ ఆక్షాంశ్‌యాదవ్, చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి, రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు సమక్షంలో బాధ్యతలను చేపట్టారు. డీసీపీ ఆక్షాంశ్ యాదవ్ మోత్కూరు ఎస్‌హెచ్‌వోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లుకు పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు.
ప్రజలకు సత్వరమే సేవలను అందించడం కోసం, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.మున్సిపల్, మండల ప్రజలు, పార్టీల ప్రతినిధులు తమకు సహకరించాలని కోరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు చెందిన ప్రజా ప్రతినిధులు ఎస్‌హెచ్‌వో వెంకటేశ్వర్లును సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, నాయకులు మర్రి అనిల్‌కుమార్, విష్ణు, మల్లేష్, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ లక్ష్మీనర్సింహారెడ్డి స్వామిరాయుడు, రామచంద్రు పాల్గొన్నారు.

ప్రజలతో మమేకమై పని చేయాలి..

మోత్కూరు, జూన్ 23: గ్రామీణ ప్రాంత ప్రజలతో మమేకమై పని చేయాలని డీసీపీ ఆక్షాంక్ష యాదవ్ అన్నారు. సోమవారం మోత్కూరు పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలోని నేరాల పురోగతిని పరిశీలించారు. ప్రజల ఫిర్యాదులను నిశితంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. శాంతిభద్రతల పర్యవేక్షణపై పలు సూచనలు చేశారు. చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి, రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు, మోత్కూరు ఎస్‌హెచ్‌వో వెంకటేశ్వర్లు ఆయన వెంట ఉన్నారు.

ఐఎఫ్ఎస్ అధికారికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ

ఐఎఫ్ఎస్ అధికారి కొప్పుల శ్రీకర్‌రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

మోత్కూరు, జూన్ 23: మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడపకు చెందిన ఐఎఫ్ఎస్ అధికారి కొప్పుల శ్రీకర్‌రెడ్డిని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వేర్వేరుగా పరామర్శించారు. శ్రీకర్‌రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి ఇటీవల మృతి చెందారు. సోమవారం హైదరాబాద్‌లోని నాగోల్‌లో జరిగిన దశదిన కర్మ సందర్భంగా కృష్ణారెడ్డి చిత్ర పటానికి జగదీశ్‌రెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, కొండ సోంమల్లు పాల్గొన్నారు.

మల్లెగూడెం పాల సొసైటీ చైర్మన్ గా బాలరాజురెడ్డి

రాజాపేట, జూన్ 23 : మండలంలోని మల్లెగూడెం పాల సొసైటీ చైర్మన్ గా జన్నేపల్లి బాల రాజురెడ్డి 11వసారి సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా బాలరాజురెడ్డి, రెడ్డబోయిన రాజు, గౌడుగు కనకయ్యను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి నీలకుమార్ తెలిపారు.